ము'క్కోటి' ఆశలతో..

- భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి
- భక్తులతో కిటకిటలాడిన వైష్ణవాలయాలు
- ఉత్తర ద్వారం నుంచి స్వామి దర్శనం

గద్వాలటౌన్, డిసెంబర్ 23: జిల్లా కేంద్రంలోని వైష్ణవాలయాలకు ఉత్తారాయణ శోభ సంతరించుకున్నది. శనివారం గద్వాల కోటలోని భూలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం, బుర్దపేటలోని రంగనాథస్వామి ఆలయం, గంజిపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, పెద్దఅగ్రహారంలోగల లక్ష్మీనృసింహస్వామి ఆలయం, నది అగ్రహారంలోని కళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు వివిధ వైష్ణవాలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున 4:30 గంటల నుంచే ఆయా ఆలయాల్లో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి రావడంతో ఆయా ఆలయాల్లో తిరుప్పావై పారాయణం, పొంగళి నివేదన, ఆర్తి, గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి రోజు స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకుంటే మోక్షం కలుగుతుందని, వైకుంఠ ప్రవేశం చేసినంత పుణ్యం వస్తుందని అర్చకులు తెలిపారు. స్వామి వారిని దర్శించుకునేందుకు ఆయా ఆలయాల వద్ద 5గంటల నుంచే భక్తులు బారులు దీరారు.

మల్దకల్ఆ లయంలోఉ త్తర ద్వారం దర్శనానికి క్యూలైన్‌లో బారులుదీరిన భక్తులు



వనపర్తిలోఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతుల పూజలు

మల్దకల్‌లో స్వామి వారిని దర్శించుకుంటున్నఎమ్మెల్యే బీకేఎంఆర్‌కు టుంబీకులు

ప్రత్యేకఅల ంకరణలో ధన్వంతరివేం కటేశ్వరస్వామి

రాజోళిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

మల్దకల్ మండలంలో..

మల్దకల్, డిసెంబర్ 23 : మండలంలోని ఆదిశిలా క్షేత్రంలో వెలసిన స్వయంభు లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం 4 గంటలకు ఉత్తర ద్వారం వద్ద ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి గుబ్బా ప్రభాకర్,ఆలయ ప్రధాన అర్చకుడు మధుసూదన్‌చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దర్శనానికి భక్తులకు అనుమతులిచ్చారు. తెల్లవారు జామునుంచే మండలంలోని వివిధ గ్రామాలతోపాటు రాయిచూర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులు, జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య దంపతులు, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. అలాగే సద్దలోనిపల్లిలోని స్వయంభు కృష్ణ స్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కల్పించారు. కార్యక్రమంలో అరవిందరావు, బాబురావు, వెంకోబారావు, మధుసూదన్‌రెడ్డి, సీతారామిరెడ్డి, రామచంద్రారెడ్డి, నరేందర్, చంద్రశేఖర్ రెడ్డి, మధు, చంద్రశేఖర్ రావు, పరుశరాముడు, పద్మారెడ్డి, ఆంజనేయులు, నర్సింహారెడ్డి, రాఘవేంద్ర గౌడ్, శివారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

మల్దకల్, డిసెంబర్ 23 : మండలంలోని పాల్వాయి గ్రామంలో వెలసిన చింతల మునిరంగస్వామి, నల్లారెడ్డి స్వాముల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారి రథోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రథోత్సవంలో జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారికి దాసంగాలతో నైవేద్యం సమర్పించారు. మండల ప్రజలతోపాటు అలంపూర్, రాయలసీమ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సర్పంచ్ శివరామిరెడ్డి, ఎంపీటీసీ యశోదమ్మ జీవన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేశారు.

పోటెత్తిన వైష్ణవాలయాలు

అయిజ, డిసెంబర్ 23: ఉత్తనూరులోని ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ఆలయం భక్తకోటి వేదఘోషతో మురిసిపోయింది. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శనివారం ధన్వంతరి వేంకటేశ్వర స్వామి భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జోగుళాంబ గద్వాల జిల్లాలోని అయిజ, మల్దకల్, గట్టు, వడ్డేపల్లి, గద్వాల మండలాలతోపాటు, కర్ణాటక, ఏపీ భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి ధన్వంతరి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 4:30గంటలకు సుప్రభాత సేవతో స్వామివారికి పూజలు చేశారు. జలాభిషేకం, పుష్పాలంకరణ, అర్చనలు చేశారు. ఉదయం 4:30 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఉత్తర ద్వారం తెరిచిన పండితులు శ్రీవారి దర్శన భాగ్యం కల్పించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తుల దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా స్వామి దర్శన భాగ్యం కలిగేలా దేవస్థాన కమిటీ చర్యలు చేపట్టింది. భజన బృందాలు భక్తి సంకీర్తనలు, భజన పాటలు, భక్తిరస గీతాలాపన చేశారు. పట్టణంలోని స్వయంభూ కట్టకింద తిమ్మప్పస్వామి, మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి, రాజాపూర్‌లోని గుంటి రంగనాథస్వామి, తుపత్రాలలోని గుంటి రంగనాథస్వామిని ఉత్తర ద్వారాం ద్వారా దర్శించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయాలు భక్తులతో కిక్కిరిపోయాయి. శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేక పూజలు

ఉత్తనూర్‌లోని ధన్వంతరి వేంకటేశ్వర స్వామి, మున్సిపాలిటీ సమీపంలోని కట్టకింద తిమ్మప్ప స్వామి, లక్ష్మీమద్దిలేటిస్వామి ఆలయాల్లో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శేషవస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు శుభిక్షంగా ఉండాలని, అలంపూర్ ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, విండో డైరెక్టర్లు, ఆలయాల ధర్మకర్తలు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు, పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీవారి కల్యాణం

మండలంలోని ఉత్తనూరులో కొలువుదీరిన ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత ధన్వంతరి వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని వేదపండితులు కనుల పండువగా నిర్వహించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణంలో పులకుర్తి సుప్రజ, మనీశ్‌రెడ్డి దంపతులు ఉత్సవమూర్తులకు తోడు కూర్చోగా.. వేంకటేశ్వరస్వామి శ్రీదేవి, భూదేవి మెడలో మాంగళ్యధారణ చేసి పరిణయమాడాడు. శ్రీనివాసుడి కల్యాణాన్ని భక్తులు కనులారా చూసి తన్మయత్వం చెందారు.

రథంపై ఊరేగిన శ్రీవారు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారు రథంపై ఊరేగారు. కల్యాణం అనంతరం వేంకటేశ్వరస్వామి శ్రీదేవి, భూదేవితో సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై ఆశీనులై పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. భక్తులు శ్రీవారు ఊరేగే వీధుల్లో చన్నీటిని చల్లి స్వాగతించారు. కల్యాణంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, డిసెంబర్ 23: ముక్కోటి ఏకాదశి సందర్భంగా శాంతినగర్‌లోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతం ప్రసాద వితరణ చేశామని ఆలయ కమిటీ అధ్యక్షుడు రావూరి సురేశ్‌కుమార్ తెలిపారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహించారు.

బీచుపల్లిలో ముక్కోటి వేడుకలు

ఇటిక్యాల డిసెంబర్ 23:ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శనివారం బీచునల్లి క్షేత్రంలోని కోదండరామాలయంలో భక్తులు ఉత్తరద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకొన్నారు. తెల్లవారుజామునుంచే క్షేత్రానికి వచ్చిన భక్తులు పవిత్ర కృష్ణానదిలో స్నానమాచరించిన అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ అసిస్టెంట్ మేనేజర్ రఘు పర్యవేక్షించారు.

మానవపాడు మండలంలో..

మానవపాడు, డిసెంబర్ 23: మానవపాడులోని లక్ష్మీమాదవస్వామి ఆలయం, కలుకుంట్లలోని దత్తాత్రేయ ఆలయం, నారాయణపురంలోని శివనారాయణస్వామి ఆలయం, బోరవెల్లిలోని చెన్నకేశవ స్వామి ఆలయాల్లో శనివారం భక్తులకు ఉత్తర ద్వారం దర్శనం కల్పించారు. మండలకేంద్రంలోని మాదవస్వామి ఆలయంలో ముందుగా భక్తులు గోమాతకు విషేష పూజలు చేసి ఉత్తర ద్వారం ద్వారా మాదవ స్వామిని దర్శించుకొన్నారు.

రాజోళి మండలంలో..

రాజోలి, డిసెంబర్ 23: రాజోళిలోని తుంగభద్రానది తీరాన వెలిసిన వైకుంఠ నారాయణ స్వామిని ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, కమిటీవారు ఆయనను సాదరంగ స్వాగతం పలికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అతి ప్రాచీనమైన వైకుంఠ నారాయణస్వామి ఆలయ విశిష్టతను ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులు, కార్యకర్తలతో కాసేపు స్థానిక సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

మదనాపురం, డిసెంబర్ 23 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో శనివారం ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించారు. ఈ సం దర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి, శివాలయాల్లో అయ్యప్ప భక్తులు పంచామృతాభిషేకాలు, అష్టోత్తరనామాలతో విశిష్ట పూజలు నిర్వహించారు.

అమరచింతలో..

అమరచింత, డిసెంబర్ 23: మండల కేంద్రంలోని లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తరద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అలాగే భక్తమార్కండేయస్వామి ఆలయం, శ్రీకృష్ణనగర్‌లోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆత్మకూర్ మండలంలో..

ఆత్మకూరు, డిసెంబర్ 23: మండలంలోని మల్లాపురం వేంకటేశ్వరస్వామి ఆలయం, ఆత్మకూర్ పట్టణంలోని వేంటేశ్వర స్వామి ఆల యం, కన్యకా పరమేశ్వరీ ఆలయాల్లో వై కుంఠ ఏకాదశి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహి ంచారు. ఆయా ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు దీరారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, డిసెంబర్ 23: పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట వేణుగోపాల స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారం ద్వారా భక్తులు వేణుగోపాలస్వామిని దర్శించుకున్నారు.

వనపర్తి మండలంలో..

వనపర్తి టౌన్, డిసెంబర్ 23: జిల్లాకేంద్రంలోని వేంకటేశ్వర, రామాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వారం దర్శనార్థం ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కుటుంబ సమేతంగా ఆలయాలకు చేరిన భక్తులకు అర్చనలు, పుష్పాలంకరణలు చేశారు. అలాగే వేంకటేశ్వర స్వామి, శ్రీరంగాపురం రంగనాథస్వామి ఆలయాల్లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, లోకల్‌బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకొన్నారు.

ఉత్తర ద్వారంద ర్శనంలో పాల్గొన్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపుకలె క్టర్ సంచిత్ గంగ్వార్

పెబ్బేరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారినిద ర్శించుకుంటున్నభ క్తులు

ఆత్మకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు

ఉత్తనూరులోనిధ న్వంతరివేం కటేశ్వరస్వామిఆ లయంలో ఉత్తర ద్వార దర్శనానికిపో టెత్తిన భక్తులు

అర్హులందరికీ క్రిస్మస్ కానుకలు

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాట్లాడుతున్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

ఆత్మకూరు, డిసెంబర్ 23: నియోజకవర్గం పరిధిలో అర్హులైన పేద క్రిస్టియన్లందరికీ క్రిస్మస్ కానుకలు అందుతాయని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం పంపిణీ చేసిన క్రిస్మస్ కానుకలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, నాయబ్ తాసీల్దార్, ఎంపీటీసీ పరమేశ్, నాయకులు నాగరాజుగౌడ్, శ్రీనివాసులు, గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.

పీఏసీసీఎస్ చైర్మన్‌కు పరామర్శ

ఉండవెల్లి, డిసెంబర్ 23: మండలంలోని పుల్లూరుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కలుగోట్ల పీఏసీసీఎస్ చైర్మన్ గజేందర్‌రెడ్డి తల్లి ఉయ్యాలవాడ మాణిక్యమ్మ అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గ్రామానికి వెళ్లి పార్థివదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి అత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు.

లోక్ అదాలత్‌లో 33 కేసుల పరిష్కారం

వనపర్తి టౌన్, డిసెంబర్ 23: జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 33 కేసులు పరిష్కారమయ్యాయని న్యాయమూర్తులు రవికుమార్, బి.శిరీష తెలిపారు. అందులో వనపర్తి, ఆత్మకూర్ కోర్టు పరిధిలో క్రిమినల్ కేసులు 15, ఇతర కేసులు 18 పరిష్కారమయ్యాయన్నారు. రాజీ మార్గంతో కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. లోక్ అదాలత్‌లో న్యాయవాదులు కృష్ణయ్య, రాజు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పూజకు విరాళం

వనపర్తి టౌన్, డిసెంబర్ 23: ఈ నెల 26న నిర్వహించనున్న అయ్యప్పస్వామి మండల మహా పూజకు బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులకు శనివారం రూ.1లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు గట్టు వెంకన్న, నాగరాజు, వెంకటేశ్‌యాదవ్, బాలరాజు, అశోక్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొన్న ప్రతి వస్తువుకూ రసీదు పొందాలి

గద్వాల, డిసెంబర్ 23: కొన్న ప్రతి వస్తువుకు అమ్మకపు దారుల నుంచి రసీదు తప్పక పొందాలన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు కొనుగోలు దారులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో పౌరసరఫరాలశాఖ, కామర్స్ డిపార్ట్‌మెంట్,అప్రాకస్టమర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆప్రా గోడపత్రికను ఆవిష్కరించి ఈ కామర్స్, డిజిటల్‌వర్తక దశకంలో వినియోగదారుల రక్షణ అనే అంశపై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కా ర్యక్రమంలో డీఎస్‌వో రేవతి, డీఎం మం జుల, ఆప్రా అధ్యక్షుడు భరత్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కొత్తకోట, డిసెంబర్ 23: పట్టణంలోని కృష్ణయ్య కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం.. కృష్ణయ్య కాలనీకి చెందిన రాఘవేందర్‌శెట్టి లావణ్య దంపతులు శుక్రవారం ఇంటికి తాళం వేసి వనపర్తిలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లారు. శనివారం ఉదయం తిరిగి రాగా తలుపులు పగులగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా మూడు తులాల బంగారు ఆభరణాలు, రూ. 30వేల నగదు అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీంతో వేలిముద్రలు సేకరించినట్లు ఎస్సై తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

అలంపూర్, డిసెంబర్ 23: అలంపూర్ మండలంలోని ర్యాలంపాడుకు చెందిన వెంకట్ శివుడు(45) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్సై రమేశ్ తెలిపారు. రోజువారీ కార్యక్రమంలో భాగంగా బుక్కాపురంలో పాల వ్యాపారం ముగించుకొని ర్యాలంపాడుకు బైక్‌పై వస్తుండగా తుఫాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శివుడికి బలమైన గాయాలు కాగా.. చికిత్స నిమిత్తం కర్నూలు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు.

పెండింగ్ కేసులు లేకుండా చూడాలి

- హైకోర్టు జడ్జి సీ.వీ.భాస్కర్ రెడ్డి

గద్వాల అర్బన్, డిసెంబర్ 23 : కేసులు పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలని జిల్లా న్యాయమూర్తులకు హైకోర్టు న్యాయమూర్తి సీ.వీ.భాస్కర్ రెడ్డి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టులో జ్యూడిషియల్ అధికారుల కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఆయన ముఖ్య అథితిగా హాజరయ్యారు. అంతకు ముందు ఎస్పీ రితి రాజ్,అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, జిల్లా ప్రిన్సిపల్ న్యాయమూర్తి కే.కుషా, జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి గంటా కవితాదేవి, జిల్లా అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి అనిరోజ్ క్రిస్టియన్, జిల్లా అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి ప్రభాకర్ ఆయనకు పుష్పగుచ్చం అందచేసి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏఎస్పీ రవి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



జోగుళాంబ ఆలయంలో హైకోర్టు జడ్జి సీవీ భాస్కర్‌రెడ్డి

జోగుళాంబ సన్నిధిలో..

అలంపూర్, డిసెంబర్ 23: జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శనివారం హైకోర్టు జడ్జి సీవీ భాస్కర్‌రెడ్డి దర్శించుకున్నారు. స్వామి, అమ్మవారి ఆలయాల్లో మహామంగళహారతి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జడ్జిలు కుశ, కవిత ఉన్నారు.

క్రిస్మస్ దుస్తుల పంపిణీలో ప్రొటోకాల్ పాటించకపోవడం దారుణం

- అలంపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ

అలంపూర్, డిసెంబర్ 23: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న క్రిస్మస్ కిట్లు, దుస్తుల పంపిణీ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పేరు, ఫొటో లేకుండా పంపిణీ చేయడంపై మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు పట్టణంలోని టూరిజం హోటల్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రొటోకాల్ విషయంలో అధికారులు, దుస్తుల పంపిణీ కార్యక్రమ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో ప్రభుత్వ కార్యక్రమం చేపట్టినప్పుడు కనీసం స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన కార్యక్రమంలో అసలు ఆశాఖ అధికారులే కరువయ్యారన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి నచ్చినట్టు ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా మార్చుకొని నిర్వహించుకోవడం ఏంటని ప్రశ్నించారు. దళిత ఎమ్మెల్యే విషయంలో ప్రొటోకాల్ పాటించ కుండా అవమానించడం తగదన్నారు. దుస్తుల పంపిణీ కార్యక్రమ స్టేజీపై కనీసం స్థానిక ఎమ్మెల్యే పేరు, ఫొటో ఏర్పాటు చేయకుండా ఉద్దేశక పూర్వకంగా అవమానపర్చారని ఆరోపించారు. ఈ విషయంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్, బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రుక్కు, మక్తార్, దేవరాజ్, పవన్, శ్రీను, ఖాసీం, సుధాకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నము న్సిపల్‌చైర్ పర్సన్,బీఆ ర్ఎస్‌నా యకులు

వైకల్యం ప్రతిభకు అడ్డు కావొద్దు

- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్

వనపర్తి, డిసెంబర్ 23: వైకల్యం ప్రతిభకు అడ్డుకావొద్దని, దివ్యాంగులు తమ నైపుణ్యంతో అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలని కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ అన్నారు. శనివారం కలెక్టర్ సమీకృత భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో తమ ప్రతిభ చాటి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులకు చేరేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణిలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో సమస్యలను అధిగమిస్తు లక్ష్యాలను సాధించాలని సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ పెంచబోతుందన్నారు. వనపర్తిలో దివ్యాంగుల అసోసియేషన్‌కు స్థలం కేటాయిస్తామన్నారు. అనంతరం దివ్యాంగుల క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఎంపీపీ కిచ్చారెడ్డి, డీడబ్ల్యూవో రామమహేశ్వర్‌రెడ్డి, మహిళ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, సభ్యులు రాజేంద్రప్రసాద్, డీఆర్డీవో నర్సింహులు, అడిషనల్ డీఆర్డీవో రేణుక, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

యువత లక్ష్యాలను అధిరోహించాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 23: యువత ఉక్కు సంకల్పంతో లక్ష్యాలను అధిరోహించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్